# 3

# పద్య గ్రంథములు

*ప్రారంభమునకు: పద్య గ్రంథములు అనేకమందికి పరిచితములే! ఐదు పద్య గ్రంథాల్లోని నాల్గింటికి "జ్ఞాన సాహిత్యం" అన్న పేరు ఉంది. యోబు యొక్క పద్య సంభాషణ, సామెతలు దినవారి భాష, ప్రసంగి గ్రంథం యొక్క స్వభాషితం. పరమగీతముల భాష మనకు జ్ఞానమునే అందిస్తున్నది.*

## పరిచయం

ఇంగ్లీషు పాత నిబంధనలో ఐదు పుస్తకములు పద్య గ్రంథములుగా పరిగణించబడుతున్నాయి.[1] ఆ ఐదు గ్రంథాల సమీక్షను గమనించండి.

- ఒక నీతిమంతుని శ్రమను గురించినది *యోబు* గ్రంథము.
- దేవున్ని స్తుతించడానికి పాడే కీర్తనల సమాహారం *కీర్తనల గ్రంథము.* ఈ కీర్తనల గ్రంథకర్త దావీదు, "ఇశ్రాయేలు మధుర గాయకుడు."
- ప్రజలు విజయవంతంగా జీవించుటకు చెప్పబడిన జ్ఞాన వాక్కుల సమూహారం *సామెతల గ్రంథము.* ఇందులోని అధిక భాగం సొలొమోను రచనలు.
- జీవిత సారం గురించి తెలిపే గ్రంథము *ప్రసంగి గ్రంథము.* ఇది సొలొమోను చేత వ్రాయబడింది.
- ప్రేమను (romantic love) తెలిపే మధుర అనుభవాల గీతాలు *పరమగీతాలు.* ఇది కూడా సొలొమోను చేతనే వ్రాయబడింది.

ఈ గ్రంథాలను "పద్య" గ్రంథాలు అని పిలువడంలో కొంత అసంబద్ధత ఉంది – యోబు – కీర్తనలు మరియు సామెతల గ్రంథాలు పద్య గ్రంథాలు అని (Masoretes) మాసోరీయులు[2] ఒప్పుకున్నారు. ఈ గ్రంథాలు విభిన్న సాహిత్య రకమని సూచించుటకు వారు (అచ్చులను) వాక్య భాగమునకు కొంత కలిపారు. అయితే ప్రసంగి గ్రంథంలో అధిక భాగం పద్యభాగంగా వ్రాయబడియుండలేదు. పరమగీతము గ్రంథంలో గొప్ప పద్య సాహిత్యం కనబడుతుంది కానీ (Masoretes) మాసరీయులు దీనిని యోబు, కీర్తనలు, సామెతల గ్రంథముల సరసన చేర్చలేదు. అంతేగాకుండా, పద్యశైలి పంచకాండాలు, చారిత్రిక గ్రంథాలు, ప్రత్యేకించి ప్రవచన గ్రంథాలు, పాత నిబంధన అంతటిలోనూ కనబడుతుంది.

పద్య గ్రంథాలను వ్యాఖ్యానించడం అనేది (పాత నిబంధనలోని ఇతర గ్రంథాలలోని పద్య భాగాన్ని అర్థంచేసుకోవడం) వాక్య విద్యార్థికి కొన్ని సవాళ్ళను యిస్తుంది. ఈ పుస్తకాలను ఎలా అర్థం చేసుకోవాలి? మొదటిగా, కీర్తనల గ్రంథాన్ని ఉపయోగించి హెబ్రీ పద్యభాగం యొక్క లక్షణాలను అధ్యయనం చేద్దాము, అలాగే కీర్తనల గ్రంథంలో వ్యాఖ్యానాన్ని మొదలు పెడతాము. తరువాతదిగా, "జ్ఞాన సాహిత్యముగా" వాడబడుతున్న ఈ గ్రంథాలను చూద్దాము.

## పద్య భాగం యొక్క సాధారణ లక్షణాలు

పాత నిబంధనలోని అనేక గ్రంథాల్లో పద్య శైలి కనబడుతుంది ఎందుకు? వారి యొక్క పవిత్ర వాక్యాన్ని పద్య శైలిలో ఎందుకు ఇశ్రాయేలీయులు వ్రాశారు? ఎందుకు దేవుడు ప్రేరేపించాడు? ఒక సాధ్యసమాధానమేమంటే, పురాతన కాలం నాటి ప్రజలు ఎక్కువగా సాటి మాటలనే వాడేవారు. లెక్క ప్రకారం వారు లేఖనాలను చదివేవారు కారు, వాటిని చదువుతుంటే పెక్కుమంది వినేవారు. అటువంటి సమయంలో గుర్తుపెట్టుకోవడానికి పద్యశైలే సులభంగా ఉంటుంది.

పద్యము యొక్క సాధారణ లక్షణాలు ఏమిటి? పద్య సాహిత్యం అనగానే, మనము సాధారణంగా ప్రాస (rhymes) మాటలే గుర్తుకు వస్తాయి ("I think that I shall never see/A poem lovely as a tree ..."[3]). అయితే, ప్రాస అనేది పద్యాన్ని నిర్వచించదు. ఇంగ్లీషులోని పద్య రచయితలు సాధారణంగా స్వేచ్ఛా భాషలోనే పద్యాలు వ్రాస్తారు. ఇది అన్నిచోట్ల ప్రాసలో ఉండదు. పద్యములలో ప్రాముఖ్యమైన ఇతర లక్షణాలు కొన్ని ఉన్నాయి, వీటిలో కొన్నిటిని చూడండి.

పద్యములు సాధారణంగా భోవోద్యేగమైనవి. ఇవి భావములను వ్యక్తపరచేందుకు ఉపయోగిస్తాయి. సూచనలివ్వడానికి, మార్గనిర్దేశనం చేయడానికి పద్యములు ఉపయోగించవు కవి భావాలను వ్యక్తం చేయడానికి ఉపకరిస్తాయి.

- పద్యములు సాధారణంగా భావోద్యేగమైనవి. ఇది భావములను వ్యక్తపర్చేందుకు వాడబడుతుంది. సూచనలు మార్గదర్శకం చేయడానికి ఇది వాడబడదు. కానీ, పద్యకర్త భావములను చెప్పేందుకు ఇది వాడబడుతుంది.
- పద్యములో లయ ఉంటుంది. పద్యంలో, అది స్వేచ్ఛాభావం అయినా అందులో తాళము ఉంటుంది. అది నేర్పుగా వాడబడుతుంది.
- పద్యములలో ఎక్కువగా అలంకార ప్రయోగం కనబడుతుంది. అలంకార భాష గద్యములలోనూ కనబడినా, అది ఎక్కువగా పద్యములోనే కనబడుతుంది.
- పద్యము అనేది కవి యొక్క భావముల సంక్షేపం. ఇందులోని అర్థం ప్రత్యక్షంగా చెప్పబడదు గానీ కొంచెం అస్పష్టంగా, నిగూఢంగా ఉంటుంది.
- పద్యములో సహజంగా మరో రూపం ఉంటుంది. ఇది పేరాలుగా గాకుండా ఆ పద్య చరణాలుగా వ్రాయబడుతుంది. పద్యములలో ఒకదానికొకటి పరస్పర సంబంధమును తెలిపే సూచనలుంటాయి.

## హెబ్రీ పద్యముల లక్షణాలు

పాత నిబంధన పద్యాలు, తక్కిన భాషలలోని పద్యాల లక్షణాలు పై వాటిని పోలి యుంటాయి. కానీ హెబ్రీ పద్య లక్షణములలో ప్రాస (rhymes) కనబడదు.[4] అంతేగాకుండా, పద్యములలో కొన్ని ప్రత్యేక లక్షణాలున్నాయి. పాత నిబంధనలో కొన్ని ధంధ్వ పద్యములున్నాయి: ఇందులో పద్యములోని మొదటి పంక్తిలో మొదటి అక్షరం హెబ్రీ అక్షరములో ప్రారంభమవుతుంది. రెండవ పంక్తి రెండవ అక్షరంలో, ఇలా చివరి అక్షరం

వరకు (ఇరవై రెండు) కొనసాగుతాయి.[5]

అయితే, హెబ్రీ పదము యొక్క ప్రధాన లక్షణం *సమాంతరత్వము.* ప్రాథమిక సమాంతర పద్యములో రెండు పంక్తులు ఉంటాయి. అందులో రెండవది మొదటి దానితో ప్రత్యేక సంబంధం కలిగియుంటుంది. ఇక్కడ కొన్ని సాధారణ సమాంతరత్వములున్నాయి.

1. *సమానార్థకం,* ఇందులో రెండవ పంక్తి యొక్క అర్థం మొదటి పంక్తి అర్థమునకు సమానంగా ఉంటుంది.

> "భూమియు దాని సంపూర్ణతయు
> లోకమును దాని నివాసులును యెహోవావే" (కీర్తనలు 24:1).

2. *విరుద్ధకము.* ఇందులో రెండవ పంక్తి మొదటి పంక్తితో విభేదిస్తుంది.

> "నీతిమంతుల మార్గము యెహోవాకు తెలియును
> దుష్టుల మార్గము నాశనమునకు నడుపును" (కీర్తనలు 1:6).

3. *సంకలనము.* ఇందులో రెండవ పంక్తి మొదటి పంక్తి యొక్క భావమును సంపూర్తి చేస్తుంది లేదా మొదటి పంక్తిని మరో విధంగా బలపరుస్తుంది.

> "-దేవుడు లేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు
> వారు చెడిపోయినవారు అసహ్యకార్యములు చేయుదురు" (కీర్తనలు 14:1).

4. *వరుసక్రమం.* ఇందులో రెండు మరియు తరువాత పంక్తులు మొదటి పంక్తితో వాడబడిన పదాలనే తిరిగివాడుతుంటాయి. ఈ పదాలు మొదటి పంక్తికి సంపూర్ణ అర్థానిస్తాయి.

> "దైవపుత్రులారా, యెహోవాకు ఆరోపించుడి
> ప్రభావ మహాత్మ్యములను యెహోవాకు ఆరోపించుడి (కీర్తన 29:1).

5. *సూచకము.* ఇందులో మొదటి పంక్తి "వలె," అట్లు" వంటి పదములతో ఆరంభమైనా అందులో ఇయ్యబడిన పోలిక రెండవ పంక్తిలో పూర్తి చేయబడుతుంది.

> "దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు
> దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడుచున్నది" (కీర్తనలు 42:1).

6. *విరుద్ధము,* ఇందులో మొదటి పంక్తిలోని మొదటి భాగం రెండవ పంక్తిలోని రెండవ భాగమునకు సమాంతరముగా ఉంటుంది. అలాగే మొదటి పంక్తిలోని రెండవ భాగం రెండవ పంక్తిలోని మొదటి భాగమునకు సమాంతరముగా ఉంటుంది. ఇది ABBA వరుసవలె ఉంటుంది.

> "దేవా, నీ కృపచొప్పున [B] నన్ను కరుణింపుము [A]
> నీ వాత్సల్య బాహుళ్యముచొప్పున [B]
> నా అతిక్రమములను తుడిచివేయుము [A]"(కీర్తన 51:1).

సమాంతరత్వము హెబ్రీ పద్యమునకు లయను ఇస్తుంది. ఈ లయ ఛంధస్సుకంటేను భావముల పై ఆధారపడియుంటుంది. వ్యాఖ్యానించునప్పుడు సమాంతరత్వమును అర్థం

చేసుకోవడం ఉపయుక్తంగా యుంటుంది. ఉదాహరణకు, రెండు పంక్తులు సమానార్థక సమాంతరత్వమును ప్రదర్శిస్తే, ఒక పంక్తి మరో పంక్తిని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. “నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు!” అని కీర్తన 8:4 చెప్తుంది. రెండవ పంక్తిలోని నరపుత్రుడు ఎవరు? ఈ రెండూ సమానార్థక సమాంతరమును కలిగియున్నాయి. కాబట్టి రెండవ పంక్తిలోని “నరపుత్రుడు” మొదటి పదంలోని “మనుష్యునికి” సమానార్థము. ఈ వాక్యంలో నరపుత్రుడు అనేది మనుష్యులను సూచించు పదం.

## పాత నిబంధన కావ్య సాహిత్యాన్ని వ్యాఖ్యానించడం

పాత నిబంధన కావ్య సాహిత్యాన్ని ఎలా వ్యాఖ్యానించాలి? ప్రత్యేకించి కీర్తనల గ్రంథాన్ని ఎలా వ్యాక్యానించాలి? ఇక్కడ కొన్ని సూచనలు ఇయ్యబడ్డాయి:

1. *కీర్తనల గ్రంథం యొక్క లక్షణాన్ని గుర్తుపెట్టుకోండి:* (ఎ) పాటల పుస్తకమైన కీర్తనల గ్రంథం దేవుని స్తుతించుటకు వ్రాయబడింది. (బి) ఇశ్రాయేలు చరిత్రయంతటిలోనూ వ్రాయబడిన కావ్యసాహిత్య సముహారమిది.[6] గ్రంథంలో కీర్తన ఎక్కడ ఉంది అన్నది అప్రధానం. (సి) ఎక్కువ కీర్తనలు ఆరాధనలో ఉపయోగించబడేవి. (ఈ) కీర్తనలు కూడా ఇతర పద్యములవలె కవియొక్క భావములు. కీర్తనల గ్రంథములోని ఏదేని కీర్తనను వ్యాఖ్యానించునప్పుడు ఈ విషయాలను పరిగణలోనికి తీసుకోవాలి.

2. *కీర్తన యొక్క చారిత్రక ఏర్పాటును గుర్తించండి.* కీర్తన యొక్క చారిత్రక నేపథ్యం దాదాపుగా కీర్తన యొక్క శీర్షికలోనే కనబడుతుంది. ఈ శీర్షికలు దైవావేశితములు కావు అయినా అవి ప్రాచీనమైనవి మరియు కీర్తనను గురించి స్పష్టమైన సమాచారాన్ని అందిస్తున్నాయి.[7] కీర్తన వ్రాయబడినప్పుడు కీర్తనాకారుడి చారిత్రక నేపథ్యాన్ని తెలుసుకోవడం ద్వారా కీర్తనను అర్థంచేసుకోగలం.

3. *కీర్తన ఏ సందర్భంలో ఉపయోగించబడిందో దానిని అర్థంచేసుకొనుటకు ప్రయత్నించండి.* సంప్రదాయం ప్రకారం, ఇశ్రాయేలీయులు యెరూషలేమునకు యాత్ర చేయునప్పుడు కొన్ని కీర్తనలను పాడేవారు. కీర్తనను ఆదిమంగా ఎలా ఉపయోగించేవారన్న విషయాన్ని ఊహించడం ద్వారా, అనగా ఇశ్రాయేలీయులు మొదటగా కీర్తనను యాత్ర చేయునప్పుడు, దేవాలయంలో, తమ ఇళ్ళల్లో, సమాజమందిరములో పాడుతున్నప్పుడు వినినవారు ఎలా అర్థం చేసుకున్నారో ఊహించడంద్వారా దాన్ని అర్థంచేసుకోవచ్చు.

4. *కీర్తన ఏ రకమైనదో గుర్తించండి. కీర్తనల రకాలను పండితులు గుర్తించారు.* “గీతములు,” “దేవుడిని రాజుగా కీర్తించే కీర్తనలు,” “జాతీయ కృతజ్ఞతా కీర్తనలు,” “వ్యక్తిగత కృతజ్ఞతా కీర్తనలు,” “జాతీయ విలాప కీర్తనలు,” “వ్యక్తిగత విలాప కీర్తనలు,” “పశ్చాత్తాప కీర్తనలు” మరియు “రాచరిక కీర్తనలు.”[8]

ఇటువంటి వివరాలు వ్యాఖ్యాకర్తలకు కొంతవరకే సమాచారాన్నిస్తాయి. కీర్తన ఏ రకమో సంబంధంలేకుండా, ప్రతి కీర్తనను దేనికదే చూడాలి. అయినా కీర్తన యొక్క రకం అనేది కూడా ప్రాముఖ్యమే!

5. కీర్తన యొక్క నిర్మాణాన్ని చూడాలి. ప్రతి కీర్తనకు ఒక నిర్మాణముంటుంది. ప్రతి కీర్తన చరణాలుగా విభజించబడియుంటుంది. ప్రతిదీ కీర్తన యొక్క స్థూల ఉద్దేశమునకు

సంబంధించియుంటుంది. కీర్తన యొక్క ఉద్దేశాన్ని గుర్తించి, అది ప్రతి చరణంలోనూ ఏవిధంగా చెప్పబడిందో చూడండి. ఎడ్డీ క్లోయర్ తన కీర్తనలు 1-50 వ్యాఖ్యానంలో 8వ కీర్తన యొక్క ఉద్దేశం “దేవుని మహిమాన్మిత నామము” అని చెప్తున్నాడు. కీర్తన యొక్క నిర్మాణాన్ని యిలా చెప్పాడు:

> 8:1 – దేవుడు అత్యున్నతుడు
> 8:2 – దేవుడు మరియు సృష్టి
> 8:3-5 – దేవుడు మరియు మానవుని పై అక్కర
> 8:6-8 – దేవుడు మరియు మానవుని పాలన
> 8:9 – మరోసారి; దేవుడు అత్యున్నతుడు[9]

6. *కీర్తనలు పద్యములు అని గుర్తుంచుకోండి.* C. S. Lewis యిలా వ్రాస్తున్నాడు,

> కీర్తనలు పద్యాలు ... పద్యాలను పాడుటకే గాని సిద్ధాంతాలను బోధించడానికి లేదా ప్రసంగాలను చెప్పుకోవడం వాటి ఉద్దేశం కాదు. వాటిని అర్థం చేసుకోవాలంటే వాటిని పద్యాలుగానే చదవాలి. లేకపోతే వాటిలో ఏముందో గ్రహించలేం. వాటిలో లేని దానిని మనం చూస్తాము.[10]

కీర్తనలు ధర్మ విధులు కాదు. అలాగే అవన్నీ కలిసి విధులను లేదా వేదాంత శాస్త్రాన్ని చెప్పవు. కీర్తనలనుండి మనం వేదాంతాన్ని అనగా దేవుని గురించిన సత్యాలను తెలుసుకోవచ్చు అయితే ఈ కీర్తనలు దేవున్ని గురించిన వేదాంతాన్ని మనకు నేర్పించడానికి మాత్రం ఉద్దేశించినవి కావు.

7. *కీర్తనలలో కవుల భాషను ఆశించండి.* కవులు అలంకార భాషను వాడడం ద్వారా పద్య కౌశలాన్ని చూపుతారు. కీర్తనలో అలంకార భాషను గుర్తించడమును గురించి Gordon D. Fee మరియు Douglas Stuart మంచి ఉదాహరణను యిస్తున్నారు:

> ఉదాహరణకు, మనం మార్టిన్ లూథర్ యొక్క పాట “దేవుడే మనకు బలమైన దుర్గము” (కీర్తనలు 46:1ను అనుసరించి) అను పాటను పాడుతున్నప్పుడు దేవుడు బలమైన కోటగోడగా ఉన్నట్లు లేదా ఎవరూ బోధించలేని దుర్గముగా ఉన్నట్లు మనం ఊహిస్తామా? “బలమైన దుర్గము” అనేది అలంకార భాషయని మనకందరికీ తెలుసు. అదేవిధంగా “పాపములోనే నా తల్లి నన్ను గర్భమున ధరించెను” (కీర్తనలు 51:5 [NASB]) అని కీర్తనాకారుడు అన్నప్పుడు, గర్భం ధరించడం పాపమని, లేదా అన్ని గర్భధారణలు పాపయుక్తమైనవని లేదా గర్భం ధరించడం ద్వారా తల్లి పాపియైనదని లేదా ఇంకనూ పుట్టని పిల్లలకు పాపం యున్నదని, లేదా అటువంటి మరో విషయాన్ని అతడు చెప్ప ప్రయత్నం చేయడం లేదు, కీర్తనాకారుడు తాను పాడినది అందుకు ఎంతో చరిత్రయుందని చెప్పేందుకు చేసిన ప్రయత్నంలో భాగంగా అతిశయోక్తిగా ఈ విషయాన్ని చెప్పాడు. మీరు ఒక కీర్తనను చదువుతున్నప్పుడు దాని గ్రంథకర్త ఉద్దేశంలోలేని భావనలను మీరు బయటకు తెచ్చే ప్రయత్నం చేయకండి.[11]

8. *“దూషణ కీర్తనల” గురించి జాగ్రత్తగా ఆలోచించండి.* ఈ కీర్తనలలో గ్రంథకర్త ఇతరులను శపించమని లేదా నాశనం చేయమని దేవున్ని అడుగుతాడు. కీర్తన 83 ఇటువంటిదే; ఇందులో ఇశ్రాయేలు శత్రువులను పేర్కొంటూ, “వారు నిత్యము సిగ్గుపడి, భీతి నొందుదురు

గాక, వారు భ్రమసి నశించుదురు గాక" (కీర్తనలు 83:17) అని వ్రాయబడింది. అలాగే బబులోను చెర కాలంలో వ్రాయబడిన 137వ కీర్తనను చూడండి.

> "పాడుచేయబడబోవు బబులోను కుమారీ,
> నీవు మాకు చేసిన క్రియలనుబట్టి నీకు ప్రతికారము చేయువాడు ధన్యుడు
> నీ పసిపిల్లలను పట్టుకొని వారిని బండకువేసి కొట్టువాడు ధన్యుడు" (కీర్తనలు 137:8, 9).

దూషణ లేదా శాపవచన కీర్తనలు క్రైస్తవులకు సమస్యగా ఉంటాయి. దైవావేశిత వాక్యంలో ఇటువంటి వాక్యములు ఎలా చేర్చబడ్డాయి? దేవుని ప్రజలు ఇంతటి మాటలు ఎలా వ్రాశారు? దేవుడు వారి ఉనికిని ఎలా అనుమతించాడు?

శాపవచన కీర్తనల సమస్యలకు ఎన్నో పరిష్కారాలున్నాయి. రెండు ఇందులో ఉపయుక్తంగా ఉంటాయి. *మొదటిది, కీర్తనలు మానవుని భావనలు.* కీర్తనాకారుడు (మరియు ఇతరులు) ఎలా భావిస్తున్నాడన్న వివరణను ఈ శాపవచన కీర్తనలు వివరిస్తున్నాయి. దీనిలో దేవుని ఆమోదం ఉండదు (చెడు భావనలు పాపం కాదు). రెండవదిగా *ఇశ్రాయేలు ప్రజలు దేవుని ప్రజలు.* వారి శత్రువులు దేవునికి శత్రువులు. కాబట్టి కీర్తనాకారుడి మాటలను న్యాయం కోసం దేవుని ఎదుట మొరపెట్టడం మరియు సాక్ష్యమీయడంగా చూడవచ్చు. తద్వారా అన్యులు దేవుని ప్రజలను శ్రమపెట్టకూడదని, దేవునికి వ్యతిరేకంగా వారు పోరాడకూడదని వారు ఎరిగియుంటారని మనం చూడవచ్చు. ఇశ్రాయేలు యొక్క శత్రువులు "భ్రమసి నశించడం" అని కీర్తనాకారుడు 83వ కీర్తనలో ప్రార్థించడం వెనుక కీర్తనాకారుని యొక్క ఉద్దేశం 83:18లో (శాపవచన కీర్తనలకు ఇదివరకు ఉదాహరణగా ఇయ్యబడిన వాక్యభాగం) కనబడుతుంది. "యెహోవా అను నామము ధరించిన నీవు మాత్రమే సర్వలోకములో మహోన్నతుడవని వారెరుగుదురు గాక!" అని అతడు చెప్తున్నాడు.

9. *ఈనాటి ప్రజలు కీర్తన విలువేమిటో చూడండి.* ఈనాటి మనకు కీర్తనలు విలువగలది. అందులో (ఎ) అది క్రీస్తుని గురించి ప్రవచనాత్మకంగా చెప్తున్నాయి,[12] (బి) అవి దేవుని గురించి ఆయన మనతో వ్యవహరించడం గురించి చెప్తాయి, (సి) అవి ఆరాధనలో ఉపయోగించబడాలి (చూడండి ఎఫెసీయులకు 5:19; కొలొస్సయులకు 3:16), మరియు (డి) అవి మన హృదయాలతో మాటాలడుతాయి. అందులోనున్న అనేక విషయాలు అప్పటి నుండి ఇప్పటికీ ప్రజలకు అసామాన్యమైనవే! మనం ఒక కీర్తనను చదివినప్పుడు, "అవును నేనూ అలాగే అనుకుంటున్నాను" అని మనం అనుకుంటాము. అన్ని కాలాల్లోనూ మన భావనలను దేవుని ప్రజలు వ్యక్తపర్చడం మనకు ఆధరణగా ఉంటుంది. మనం మన భావాల్ని వ్యక్తపరిచి, ఆయననుండి ఆదరణ పొందేందుకు కీర్తనలు మనకు మార్గాన్ని సూచిస్తున్నాయి.

## పాత నిబంధన జ్ఞాన సాహిత్యము

పాత నిబంధన కార్య గ్రంథాలలో నాలుగు గ్రంథాలు "జ్ఞాన సాహిత్యముగా" పిలువబడుతున్నాయి: యోబు, సామెతలు, ప్రసంగి మరియు పరమ గీతముల గ్రంథములు.[13] "జ్ఞాన సాహిత్యం" రెండు రకాలుగా విభజించబడింది. నీతిమంతులు అన్నివేళలా వర్థిల్లుతారనే బోధను ఇది (సామెతలు) మరియు ఇది దీనికి వ్యతిరేకమైంది (యోబు మరియు ప్రసంగి).

ఈ రెండు రకాల సాహిత్యాన్ని "సామెతలు జ్ఞానం" మరియు "సాలోచనా జ్ఞానం"[14] చెప్పింది. జ్ఞాన సాహిత్యంలోని మూడవ రకం "కీర్తనా జ్ఞానంలో" పరమగీతముల గ్రంథం కనబడుతుంది.

"జ్ఞానము"నకు హెబ్రీ పదం *hokmah* ఇది ఏదో ఒక రూపంలో పాత నిబంధనలో దాదాపు 300 సార్లు కనబడుచున్నవి. ఇందులో సగం పదాలు యోబు, సామెతలు మరియు ప్రసంగి గ్రంథాల్లోనే కనబడుచున్నవి.[15] ఇతర పదాలు దీని సమానార్థాలుగా కనబడుచున్నాయి.

"జ్ఞానమును" ఏ విధంగా నిర్వచించాలి? రచయితలు విభిన్న సమాధానాలిచ్చారు, *hokmah* అంటే "జ్ఞానం," "అనుభవం" లేదా "సూక్ష్మబుద్ధి" అను అర్థాలున్నాయి.[16] "ఇది విజయులై యుండే ఒక కళ" అని D. A. Hubbard పేర్కొన్నాడు.[17] "కష్టతర సందర్భాల్లో సైతం సరైన సమాధానంలో నుండే వ్యక్తుల" గురించి అని Gleason L. Archer చెప్తున్నాడు [చూడండి ఆదికాండము 41:39; 2 సమూయేలు 14:2-24].[18] "జీవితంలో దైవిక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం జ్ఞానం" అని Fee మరియు Stuart చెప్పారు.[19] ఈ లక్షణాలు లేఖనాలలో చెప్పబడ్డాయి:

1. *జ్ఞానం దేవుని యొద్దనుండి వచ్చింది.* (చూడండి 1 రాజులు 4:29-34; యోబు 12:13-25; యెషయా 31:2; సామెతలు 1:7; 2:6; 9:10.)
2. *ఇశ్రాయేలీయులుగాకుండా మిగిలినవారిలోను జ్ఞానులు, జ్ఞానసాహిత్యం ఉంది గనుక వారు జ్ఞానసాహిత్యం వ్రాసారు* (చూడండి 1 రాజులు 5:7; 10:1-9, 23-25; యోబు 34:2.)
3. *ప్రాపంచిక విషయాల్లో పరిజ్ఞానం కలిగియుండడం కూడా జ్ఞానంలో భాగం.* (చూడండి 1 రాజులు 4:32, 33.) తార్కిక వివేకం లేదా జ్ఞానం అలాగు మతేతర ఆలోచన అనేది దేవునినుండి వస్తాయి.
4. *ఇప్పటిలాగే అప్పుడు కూడా జ్ఞానం అనుభవం నుండి, పరిశీలించడం నుండి, మానవ స్వభావం యొక్క జ్ఞానం నుండి వచ్చింది.* (చూడండి 1 రాజులు 3:16-28.) "జ్ఞానం" అనేది "పాత"కు సమానార్థకంగా ఉంది. (చూడండి యోబు 12:12; 13:10; పోల్చండి యోబు 32:9; ప్రసంగి 4:13.)
5. *జ్ఞానం అనేది జయవంతముగా నుండుటకు అవసరమగు ఆచరణాత్మక మార్గం. కాబట్టి జ్ఞానం అనేది సాంకేతిక నైపుణ్యం* (నిర్గమకాండము 31:2-5) లేదా సాంకేతిక సామర్థ్యం (యెషయా 10:13); రాజునకు సూచనలిచ్చువారు (2 సమూయేలు 15:31-17:23); మరియు తన చెడ్డదైన సూక్ష్మబుద్ధినుపయోగించువారు (2 సమూయేలు 13:3; 1 రాజులు 2:9) వంటివారిలో కనబడుతుంది.
6. *యూదాలో "జ్ఞానులు" మంచి ఉన్నత స్థానంలో ఉన్నట్లే కనబడుతుంది* (చూడండి యిర్మీయా 18:18). అలాగే "జ్ఞానులు" ఇతర ప్రాంతాల్లోనూ కనబడతారు. (చూడండి ఆదికాండము 41:8; దానియేలు 2:12-14, 21-27.) ఇశ్రాయేలులో "జ్ఞానవంతురాళ్ళు" కూడా ఉన్నారు (2 సమూయేలు 14:2; 20:16).
7. *దేవున్ని సంతోషపర్చుదానికి జ్ఞానము మాత్రమే అవసరం కాదు.* అది జ్ఞానిని పాపం చేయనివ్వకుండా చూడలేదు (1 రాజులు 11:1-8).
8. *భావపరంగా, జ్ఞానము నీతికి దగ్గర సంబంధం కలిగియుంది.* (చూడండి సామెతలు 1:7; 1:29; 2:1-15.)
9. *జ్ఞానం అచారాత్మకమైనదే అయినా, ఇందులో తత్వసంబంధ విషయాలైన జీవితసారం,* శ్రమకు కారణం వంటి ప్రశ్నలకు సంబంధించిన చర్చ కనబడుతుంది.

## పాత నిబంధనలోని జ్ఞాన సాహిత్యాన్ని వ్యాఖ్యానించడం

జ్ఞాన సాహిత్యాన్ని వ్యాఖ్యానించేందుకు ఉపకరించే కొన్ని విషయాలు ఇక్కడ ఇయ్యబడ్డాయి:

(1) *జ్ఞాన గ్రంథాలు ఎక్కువగా కావ్య భాషలోనే వ్రాయబడ్డాయి. కాబట్టి వాటిని కావ్యములుగానే వ్యాఖ్యానించాలని గుర్తుపెట్టుకోండి.* అవి పద్య రూపంలో వ్రాయబడి యున్నాయి కాబట్టి, అందులో ఎక్కువ భాగం అలంకార భాషయుంటుంది. అందులో ఆదిమ పాఠకులు లోబడుటకు ధర్మవిధులను ఇయ్యబడ్డాయని ఎదురు చూడకూడదు (నేటి పాఠకులు నిశ్చయముగా లోబడుటకు విధులు యివ్వబడలేదు).

(2) *ఈ పుస్తకాలలోని విభిన్న వాక్య భాగముల చారిత్రక కూర్పు అనేది మిగతా గ్రంథాల వాటికంటే తక్కువ ప్రాధాన్యమైనదని గుర్తించండి.* సామెతల గ్రంథము ఎన్నో సంవత్సరాల కాలంలో వ్రాయబడింది. కాబట్టి, ఒక సామెతను లేదా కొన్ని సామెతల గుంపును నిర్దిష్ట కాలమునకు చెందినవిగా చెప్పడం కష్టం. అంతేగాకుండా, వీటిని వ్యాఖ్యానించునప్పుడు, ఇవి అన్నికాలాల్లోను అన్ని ప్రాంతముల వారికి సరిపోతాయి కాబట్టి ఈ గ్రంథాలలో సార్వత్రికత కనబడుతుంది.

(3) *ఈ గ్రంథాలలో ఒక వాక్య భాగాన్ని వ్యాఖ్యానించునప్పుడు దానిని గ్రంథ స్థూల సందేశపు వెలుగులో వ్యాఖ్యానించండి.* నాల్గింటిలో ప్రతి గ్రంథానికి ఒక ఉద్దేశం ఉంది. ఈ నాల్గింటిలో వాక్యభాగాన్ని గ్రంథ ఉద్దేశమునకు భిన్నంగా వ్యాఖ్యానించడం అనేది ఆ వాక్య భాగాన్ని అపార్థం చేసుకోవడమే!

ఒకొక్క గ్రంథాన్ని చూద్దాము.

*యోబు గ్రంథంలో* శ్రమలపాలైన ఒక నీతిమంతుని కథ కనబడుతుంది; అతడు తన సర్వస్వాన్ని, తన కుటుంబాన్ని, తన ఆరోగ్యాన్ని పోగొట్టుకున్నాడు. అతడు దుఃఖిస్తుండగా తూర్పునుండి అతని స్నేహితులైన ముగ్గురు జ్ఞానులు అతనిని ఆదరించడానికి వచ్చారు. ఆ నలుగురి మధ్య జరిగిన సంభాషణ గ్రంథంలో ఎక్కువ భాగంగా కనబడుతుంది. యోబు ఎందుకు శ్రమనొందాడు అన్న విషయం మీదకు వారి సంభాషణ నడుస్తుంది. యోబు తన పాపముల చేతనే తన మీదకి శ్రమను తెప్పించుకొన్నాడని అతని స్నేహితుల ఆరోపణ. తరువాత వారితో మరో యౌవనస్థుడు కలిశాడు. అతడు కూడా ఈ శ్రమకు యోబు పాపములే కారణం అని తేల్చాడు. అయితే ఈ గొప్ప శ్రమను తెప్పించుకునేంత పాపం తాను చేయలేదని యోబు వాదించాడు. తాను అకారణంగా శ్రమపడుతున్నానంటే యోబు స్నేహితులు ఒప్పుకోలేదు. కథ చివరిలో, దేవుడు, యోబు సమాధానమియ్యలేని ప్రశ్నలను అడుగుతాడు. చివరిగా యోబు తన గురించి సత్యాన్ని చెప్పాడని ఆ చర్చలో ఇతరులు చెప్పలేకపోయారని దేవుడు యోబును అధికంగా ఆశీర్వదించుతాడు.

నీతిమంతులు ఎందుకు శ్రమనొందుతారు అన్న విషయం మీదనే ఈ కథ చెప్తుంది. ఒక సమాధానమేమంటే, శ్రమ అనేది పాపం యొక్క ఫలితం కాదు. నీతిమంతులు అపరాధంతో పాటు శ్రమనూ అనుభవిస్తారు. ఎందుకు? దీనికి ఈ గ్రంథంలో ఇయ్యబడిన సమాధానం ఒక్కటే! దేవుడు శ్రమను అనుమతిస్తాడు. మానవులు దేవుని హృదయాన్ని ఎరుగలేరు.

దేవుని గురించి, శ్రమను గురించి ఈ గ్రంథంలో ప్రాముఖ్య విషయాలను నేర్చుకోవచ్చు. అయితే ఈ గ్రంథాన్ని వ్యాఖ్యానించునప్పుడు మనం మరి జాగ్రత్తగానుండాలి. వాక్యంలో

*యోబు స్నేహితులు చెప్పిన పెక్కు విషయాలు సత్యపూరితమైనవి కావు. అయితే యోబు చెప్పిన విషయాలను బట్టి అతడు తరువాత పశ్చాత్తాపపడ్డాడు!* యోబు గ్రంథంలోని చర్చ దైవావేశితం కానీ మనుష్యుల మధ్య జరిగిన సంభాషణ కాబట్టి వారు తప్పు చెప్పవచ్చు. కాబట్టి గ్రంథంలోని ఒక వాక్యభాగాన్ని గ్రంథ స్థూల ఉద్దేశంతో, వెలుగులో వ్యాఖ్యానించాలి.

జీవితంలోని ప్రతి కోణంలో అనగా, వ్యక్తిగతంగా, సామాజికంగా, ఆర్థికంగా. అన్ని విధాల ప్రజలు విజయులైయుండుటకు వ్రాయబడిన జ్ఞాన సూక్తులుగలది. ఈ *సామెతల* గ్రంథము. అయితే ఈ సామెతలు కేవలం సామెతలే! సాధారణంగా సత్యమైన విషయాన్ని (అన్నివేళలా కాదు) చెప్పేది సామెత. సామెతల గ్రంథంలోని వాక్కులు మంచి సలహాలనే ఇస్తాయి. కానీ వందశాతం విజయవంతమైన జీవితాన్ని ఈ సలహాలనే ఇస్తాయిని కాదు. సామెతల గ్రంథంలో వాస్తవాలను చెప్పే విధమేమైనా ఉందా? సామెతలు 26:4, 5ను చూడండి (RSV):

> "వారి మూఢతచొప్పున మూర్ఖునికి ప్రత్యుత్తరమియ్యకుము
>
> ఇచ్చినయెడల నీవును వాని పోలియుందువు.
> వాని మూఢతచొప్పున మూర్ఖునికి ప్రత్యుత్తర మిమ్ము.
> ఆలాగు చేయనియెడల వాడు తన దృష్టికి తాను జ్ఞానిననుకొనును."

వాక్యంలో తేడాలు బైబిలులో ఉంటాయా? "ప్రత్యుత్తరమియ్యకుము" అని "ప్రత్యుత్తరమిమ్ము" అని వాక్యం చెప్తుంది. ఏది సరి? సందర్భాన్నిబట్టి చూడాలి. కొన్నిసార్లు మూర్ఖునికి సమాధానమియ్యవలసి యుంటుంది. మరికొన్నిసార్లు సమాధానమియ్యకుండుట మంచిది. రెండు భిన్నమైన సలహాలను ఇస్తున్న రెండు వాక్యాలను బట్టి సామెతల గ్రంథంలోని వాక్యలు ఖచ్చితమైనవి కావని, అవి దైవావేశిత విధులు కావని మనం గ్రహించాలి.

సామెతల గ్రంథమును వ్యాఖ్యానించునప్పుడు Fee మరియు Stuart యొక్క వ్యాఖ్యాన సూచనలు "ఉపయుక్తంగా ఉంటాయి."

> 1. *సామెతలు దేవునిచే ఇయ్యబడిన ధర్మకథలు కావు.* జీవితం లక్షాలకు చేరుకోవడానికి అవసరమగు కొన్ని జ్ఞాన సలహాలను సామెతల గ్రంథం యిస్తుందే కానీ, జయకర జీవితానికి గ్యారంటీగా దీనిని చూడకూడదు. ఒక వ్యక్తి జ్ఞాన కార్యాలను ఎన్నుకుంటే, సామెతల గ్రంథంలోని ఆశీర్వాదములను అనుసరించవచ్చు. కానీ ఈ గ్రంథంలో ఎక్కడాకూడ *ఆటోమేటిక్ జయం* గురించి చెప్పబడలేదు.
>
> 2. *సామెతలను సమూహారంగా చదవాలి.* ప్రతి సామెతను ఇతర వాటితో పోల్చి సామ్యముగా చూస్తు లేఖనములతో పోల్చి చూడాలి.
>
> 3. *సామెతలు గుర్తుంచుకోవడానికి కూర్చబడ్డాయి గాని వేదాంతము నిమిత్తం కాదు.* ఏ ఒక సామెత కూడ పూర్తి సత్య ప్రతిపాద కాదు. సామెతలు కూడా ప్రతి సమయంలోనూ ప్రతి సంధర్భంలోనూ అన్వయించబడేందుకు పరిపూర్ణ అర్థంలో ఉండలేదు.
>
> 4. *కొన్ని సామెతలు* గ్రహించుటకు "అనువదించబడాలి," కొన్ని సామెతలు పాత నిబంధన ఇశ్రాయేలీయులకు సహజం అయినా అవి సత్యాలను ఇప్పుడు అందుబాటులో ఆచరణలో చెప్పబడ్డాయి. ఈ సామెతలను ఇప్పటి నవీన పరిస్థితులకు (ఈనాటి ఆచారాలకు అనుగుణంగా జాగ్రత్తగా అన్వయించి అనువదించడం) అన్వయించడం వలనే వాటి అర్థం మనకు అదిగమవుతుంది. లేదంటే దాని అర్థం మనకు అపార్థమవుతుంది.[20]

*ప్రసంగి* గ్రంథము జీవిత సారం గురించినది. ప్రజలు తమ జీవితంలో చింతించేది, శ్రమపడేది అంతేయని వ్యర్థమునకైనవి శూన్యమని చెప్పడం దీని ఉద్దేశం. ఇది ఉద్దేశం. ఇది నిరాశావాద గ్రంథం. "ప్రయోజనం ఏమిటో? జీవితానికి ఏ ఒక్క గురి లేదు" దేనికి ప్రయోజనం?" అని ప్రజలను హెచ్చరించడం దీని ఉద్దేశం – తరువాత చివరిలో గ్రంథ సారం కనబడుతుంది:

> "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి. గూఢమైన ప్రతి యంశమునుగూర్చి దేవుడు విమర్శ చేయునప్పుడు ఆయన ప్రతిక్రియను అది మంచిదే గాని చెడ్డదే గాని, తీర్పులోనికి తెచ్చును" (ప్రసంగి 12:13, 14).

గ్రంథంలోని ప్రతి వాక్యభాగం గ్రంథ ఉద్దేశపు వెలుగులో వ్యాఖ్యానించబడాలి. ఒక వాక్యభాగాన్ని గ్రంథంనుండి తీసి దానిని మన స్వంతముగా అన్వయించి ఒక విషయానికి దాన్నే ఆధారంగా చేసి అదే దేవుని మాటగా చెప్పితే దాన్ని తప్పుగా వ్యాఖ్యానించడమవుతుంది.

*పరమగీతముల గ్రంథంలో* ప్రేమను గురించిన శృంగారభరిత కావ్యం కనబడుతుంది. ఎందుకంటే, ఇది స్త్రీ పురుషుల మధ్యగల ప్రేమ గురించి చెప్తుంది. మొదట యూదులు, తరువాత క్రైస్తవులు దీనిని వ్యాఖ్యానించుటకు కష్టపడ్డారు. దైవావేశిత గ్రంథంలో ఇటువంటి విషయాన్ని గురించిన ప్రస్తాపను జీర్ణించుకోలేనివారు దీన్ని ఆత్మీయం చేసి ఇది యూదుల ప్రకారం దేవునికి ఇశ్రాయేలు మీదున్న ప్రేమ అని, లేదా క్రైస్తవుల ప్రకారం, క్రీస్తునకు తన సంఘంపైగల ప్రేమ అని అలంకార రూపాన్ని యిచ్చారు. క్రీస్తుకు సంఘంలోగల సంబంధాన్ని భార్యభర్తల పరిబంధముగా వాక్యం చెప్తున్నాగాని, పరమగీతముల గ్రంథంలో మాత్రం ఇది అలంకార రూపంలోని కథ అని చెప్పబడలేదు. మిగతా వ్యాఖ్యానాలను చూడండి. అయితే అన్నిటికంటే కొంచెం చెప్పదగ్గది, దీనికి అక్షరార్థ అర్థాన్ని ఇవ్వడం. "దేవుడు మానవుల కొరకు నిర్ణయించిన వివాహ వ్యవస్థ, ప్రేమలోని మాధుర్యం, పరిశుద్ధత, సౌందర్యాన్ని బోధించడం" ఈ గ్రంథ ఉద్దేశం.[21] ఈ ఉద్దేశమునకు విరుద్ధంగా, గ్రంథంలోని ఏదేని వాక్యభాగాన్ని వ్యాఖ్యానించడం నిరుపయోగమే అవుతుంది.

**ముగింపు**

సామెతల గ్రంథాన్ని దైవిక ప్రేరణవలన విధులుగా చూడకున్నట్లయితే, యోబు, ప్రసంగి గ్రంథాల్లోని ప్రతి పదం దైవిక సత్యముగా కాదని సూచినట్లయితే, అలాగే పరమగీతములు కేవలం ప్రేమ గ్రంథం మాత్రమేననుకుంటే, ఈ పుస్తకాలు మనకు, ఈ రోజున ఏవిధంగా ఉపయోగపడగలవు? వీటిలోంచి ఏదేని ఒక వాక్యభాగమును తీసి దానికి "దేవుని వాక్యముగా" చెప్పి తద్వారా ఒక వివాదాన్ని పరిష్కరించుకోదలిస్తే ఈ పుస్తకాలకు ఏ విలువ ఉంటుంది? ఈ జ్ఞాన గ్రంథాల ద్వారా దేవుడు మనకు ఇవ్వదలిచిన అర్థాన్ని మనం గ్రహించినంత కాలం మనం దానినుండి ఉపకారమెంతో పొందగలం. మనం వీటిని నేర్చుకోగలము ...

- *యోబు గ్రంథం నుండి*, నీతిమంతులు శ్రమ నొందుతారని, అప్పుడు వారి బాధ్యత దేవున్ని స్తుతించి నమ్మకస్థులుగా మిగిలిపోవడమేనని నేర్చుకుంటున్నాము (యోబు 1:21, 22);

- *సామెతల గ్రంథంనుండి,* దేవునితోను, తోటివారితోను మన సంబంధాలలో జయప్రదం ఉండునట్లు కొన్ని సూచనలు నేర్చుకుంటాము;
- *ప్రసంగి గ్రంథంనుండి,* "దేవునికి భయపడి, ఆయన ఆజ్ఞలననుసరించి నడుచుకోవడమే" (ప్రసంగి 12:13) జీవితసారం అని నేర్చుకుంటున్నాం;
- *పరమగీతములనుండి,* స్త్రీ పురుషుల మధ్యనుండే భౌతిక వివాహ అనుబంధం అనేది దేవుని వరమని, దానికి ఆయన సమ్మతి ఉందని నేర్చుకుంటున్నాం.

మనం ఈ అమూల్య పాఠములను నేర్చుకుంటే, దేవుని వాక్యం ఆయన మన నిమిత్తం ఉద్దేశించిన జ్ఞానమును పొందుకోగలము.

ఈ నాలుగు జ్ఞాన గ్రంథాల విలువ నేడు మన జీవితంలోని నాలుగు విషయాలను నిర్వహిస్తుంది. శ్రమ (యోబు), విజయం (సామెతలు), సారం లేదా పరమార్థం (ప్రసంగి), మరియు లైంగిక అనుబంధం (పరమగీతములు).

---

సూచనలు

[1]హెబ్రీ బైబిల్లో ఈ గ్రంథాల ప్రతులు (*Kethubim*)లో చేర్చబడ్డాయి. [2]మాసోరియులు (Masoretes) యూదుల శాస్త్రులు, వీరు హెబ్రీ వాక్యమునకు హల్లులేయుండగా అచ్చులను కలిపారు. వారి పనివలన ఈనాడు హెబ్రీ బైబిలు మాసోరియిక్ టెక్స్ట్ అని పిలువబడుతుంది. [3]Joyce Kilmer, "Trees," *Trees and Other Poem* (Garden City, N.Y.: Doubleday and Co., 1914), 19. [4]హెబ్రీ బైబిల్లో ఒక్కసారి రెండు వరుస పంక్తులలో చివరన ఒకే శబ్దంతో పూర్తవుతాయి. కాని అందులోని ప్రాస మాత్రం అప్రస్తుతమైనదే కానీ అదే పద్య నిర్మాణంలో ముఖ్యంకాదు. [5]అక్షరక్రమ పద్యములు కీర్తనలు 9; 10; 25; 34; 37; 111; 112; 145. ఒక విధంగా కీర్తనలు 119 కూడ ఇటువంటిదే! ఇందులో 176 వచనాలున్నాయి. ప్రతి మొదటి 8 వచనాలు హెబ్రీ అక్షర క్రమంలోని మొదటి అక్షరంతో ప్రారంభమవుతాయి. తరువాత ప్రతి 8 వచనాలు రెండవ అక్షరంతో మొదలవుతాయి. యిలా 22 అక్షరాలుంటాయి. మరిన్ని అక్షరములున్న పద్యాలు విలాపవాక్యములు, సామెతెలలో కనబడతాయి. [6]కీర్తనల గ్రంథం సమూహారాల సమాహారం. ఇది ఐదు భాగాలుగా విభజింపబడింది: 1–41; 42–72; 73–89; 90–106; 107–150. హెబ్రీ పుస్తకం వివరణలో కృతజ్ఞత లుంటాయి. అలాగే పుస్తకం చివరిలో స్తుతి కీర్తన ఉంది (కీర్తనలు 150). [7]ఉదాహరణకు కీర్తనలు 51కు "దావీదు బత్షెబ యొద్దకు వెళ్ళిన తరువాత నాతాను ప్రవక్త అతని యొద్దకు వచ్చినప్పుడు అతడు రచించిన కీర్తన" అని ఉంటుంది. [8]John T. Willis, *Insights from the Psalms,* vol. 1 (Abilene, Tex.: Biblical Research Press, 1974), 33-39. ఇటువంటి మరో జాబితా Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth* (Grand Rapids, Mich.: Zondervan, 2003), 212-15. Eddie Cloer, *Psalms 1-50*, Truth for Today Commentary series (Searcy, Ark.: Resource Publications), 2004. [9]Cloer, 109-15. [10]C. S. Lewis, *Reflections on the Psalms* (New York: Harcourt Books, 1986), 2-3.

[11]Fee and Stuart, 208. [12]క్రీస్తు విషయంలో నెరవేరిన అనేక కీర్తనలు క్రొత్త నిబంధలో చెప్పబడ్డాయి. కీర్తన క్రీస్తు విషయంలో నెరవేర్చబడిందని తెలుసుకునేందుకు ఉన్న ఒకే మార్గం, అది క్రొత్త నిబంధనలో ఉదహరించబడడం. [13]ఈ విభాగంలో పరమగీతములు చేర్చబడదు. పైన చెప్పబడిన గ్రంథాలకుతోడు, కొన్ని కీర్తనలు జ్ఞాన కీర్తనలుగా చెప్పబడ్డాయి – 1; 32; 34; 37; 49; 73; 112; 127; 128; 133. (అలాగే అప్రమాణిక గ్రంథాలైన, సెరాకు, సొలొమోను జ్ఞాన గ్రంథాలుగా ఇందులో చేర్చబడ్డాయి.) [14]William Sanford LaSor, David Allan Hubbard, and Frederic William Bush, *Old Testament Survey* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 533-34. [15]James L. Crenshaw, *Old Testament Wisdom: An Introduction* (Atlanta: John Knox Press, 1981), 245. [16]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1996), 290. [17]D. A. Hubbard, "wisdom," *New Bible Dictionay* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co.), 1333. [18]Gleason L. Archer, Jr., *A Survey of Old Testament Introduction,* rev. and exp. (Chicago: Moody Press, 1994), 485-86. [19]Fee and Stuart, 225. [20]Ibid., 235-40.

[21]R. K. Harrison, *Introduction to the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 1057.